# ‘ఇండియన్ రిపబ్లిక్ ఆర్మీ’ సంస్థను స్థాపించింది ఎవరు?

**జనరల్ స్టడీస్**
**ఇండియన్ హిస్టరీ**
**ప్రత్యేకం**



## భారత జాతీయోద్యమం

**1. వైస్రాయ్ లార్డ్ హార్డింజ్‌పై ఢిల్లీలోని చాందినీ చౌక్‌లో చేసిన బాంబుదాడిలో ప్రముఖ పాత్ర ఎవరిది?**
1) రాస్ బిహారీ బోస్
2) సోహన్ లాల్
3) భాయి పరమానంద
4) ఆర్.సి. భరద్వాజ్

**2. జలియన్‌వాలా బాగ్ దురంతానికి కారకుడైన మైకేల్ ఓ డయ్యర్‌ను కాల్చి చంపింది ఎవరు?**
1) భూపేంద్రనాథ్ దత్తా
2) ఉద్ధంసింగ్
3) సచింద్రనాథ్ సన్యాల్
4) భగత్‌సింగ్

**3. ఏ ప్రముఖ నాయకుడు మరణించిన రోజునే గాంధీజీ సహాయ నిరాకరణ ఉద్యమాన్ని ప్రారంభించారు?**
1) దాదాభాయ్ నౌరోజీ
2) గోపాలకృష్ణ గోఖలే
3) బాల గంగాధర్ తిలక్
4) ఫిరోజ్ షా మెహతా

**4. 1907లో కాంగ్రెస్‌లోని నాయకులు రెండు వర్గాలుగా చీలిపోయారు. మాంటేగ్ ప్రకటనపై అభిప్రాయ భేదాలతో తిరిగి కాంగ్రెస్‌లో ఏ సంవత్సరంలో చీలిక ఏర్పడింది?**
1) 1916 2) 1918
3) 1917 4) 1921

**5. ‘వారసత్వంగా భారతీయ సేవకుడిని’ అని ప్రకటించుకున్న ఆంగ్లేయుడు ఎవరు?**
1) ఎ.ఒ.హ్యూమ్
2) విలియం వెడ్డర్ బర్న్
3) జార్జ్ యూల్ 4) లార్డ్ క్రాస్

**6. జతపరచండి.**
**కాంగ్రెస్ సమావేశాలు**
i) కలకత్తా సమావేశం (1906)
ii) సూరత్ సమావేశం (1907)
iii) లక్నో సమావేశం (1916)
iv) లాహోర్ సమావేశం (1929)
v) కరాచీ సమావేశం (1931)
**ప్రత్యేకతలు**
ఎ) తొలిసారి ‘స్వరాజ్యమే జాతీయ లక్ష్యం’గా ప్రకటించారు
బి) కాంగ్రెస్ అతివాదులు, మితవాదులుగా చీలిపోయారు
సి) అతివాదులు, మితవాదుల కలయిక; కాంగ్రెస్–ముస్లిం లీగ్ ఒప్పందం
డి) ‘సంపూర్ణ స్వరాజ్య తీర్మానం’ ఆమోదం
ఇ) ప్రాథమిక హక్కుల తీర్మానం

| | i | ii | iii | iv | v |
|---|---|---|---|---|---|
| 1) | ఎ | బి | సి | డి | ఇ |
| 2) | ఇ | డి | సి | బి | ఎ |
| 3) | డి | ఇ | ఎ | బి | సి |
| 4) | సి | ఎ | ఇ | డి | బి |

**7. బెంగాల్ విభజన అమల్లోకి వచ్చిన తేది?**
1) 1905 అక్టోబర్ 16
2) 1905 జూలై 4
3) 1905 ఆగస్టు 7
4) 1905 జూలై 17

**8. మొదట విప్లవవాదిగా ఉండి తర్వాత ‘యోగి’గా మారిన, ‘ఆర్య’ అనే ఆధ్యాత్మిక పత్రికను నడిపిన వ్యక్తి ఎవరు?**
1) భూపేంద్రనాథ్ దత్
2) శిశిరకుమార్ ఘోష్
3) అరబిందో ఘోష్
4) రాస్ బిహారీ బోస్

**9. ‘భారత విప్లవభావ పితామహుడు’గా ఎవరిని పేర్కొంటారు?**
1) బిపిన్ చంద్రపాల్
2) రాస్ బిహారీ ఘోష్
3) అంబికా చరణ్ మజుందార్
4) విష్ణుశాస్త్రి చింప్లూకర్

**10. నినాదాలు – వ్యక్తులకు సంబంధించి కింది వాటిలో సరైంది ఏది?**
i) మనమీద పడుతున్న ఒక్కో దెబ్బ బ్రిటన్ స్వయంగా నిర్మించుకుంటున్న శవపేటిక – లాలా లజపత్‌రాయ్
ii) ఇంక్విలాబ్ జిందాబాద్ – భగత్‌సింగ్
iii) ఢిల్లీ చలో – సుభాష్ చంద్రబోస్
iv) భారతదేశం ఇప్పుడు నేర్చుకోవాల్సింది చావడమెలాగో తెలుసుకోవడం, అది నేర్పించడానికి మరణించడమే మార్గం – మదన్‌లాల్ డింగ్రా
1) i, ii, iii 2) ii, iii, iv
3) iii, iv 4) i, ii, iii, iv

**11. బ్రిటిష్ ప్రభుత్వం, స్వదేశీ సంస్థానాలకు మధ్య సంబంధాలను నిర్ధారించడానికి ఏర్పాటు చేసిన కమిటీ ఏది?**
1) హార్టోగ్ కమిటీ
2) బట్లర్ కమిటీ
3) హంటర్ కమిటీ
4) లీ కమిటీ

**12. జతపరచండి.**
**విప్లవ సంస్థలు**
i) భారత్ మాతా సొసైటీ
ii) అనుశీలన్ సమితి (ఢాకా)
iii) అనుశీలన్ సమితి (కలకత్తా)
iv) ఆత్మోన్నత సమితి
v) అభినవ భారత్, మిత్రమేళా
**స్థాపకులు**
ఎ) జె.ఎం. ఛటర్జీ
బి) పులిన్ బిహారీ దాస్
సి) బరేంద్రకుమార్ ఘోష్
డి) బిపిన్ బిహారీ గంగూలీ
ఇ) వి.డి. సావర్కర్

| | i | ii | iii | iv | v |
|---|---|---|---|---|---|
| 1) | ఎ | బి | సి | డి | ఇ |
| 2) | ఇ | డి | సి | బి | ఎ |
| 3) | డి | ఇ | ఎ | బి | సి |
| 4) | సి | ఎ | ఇ | డి | బి |

**13. కింద పేర్కొన్న వారిలో కాకోరి రైలు దోపిడీ కేసులో మరణశిక్షకు గురైన ‘హిందుస్తాన్ రిపబ్లిక్ అసోసియేషన్’ సభ్యులు ఎవరు?**
1) రాంప్రసాద్ బిస్మిల్లా
2) అస్ఫాఖుల్లా ఖాన్
3) రాజేంద్రలాహరి
4) పైన పేర్కొన్న వారందరూ

**14. సైమన్ వ్యతిరేక ఉద్యమంలో లాఠీచార్జీతో లాలా లజపతిరాయ్ మరణానికి కారకుడైన సాండర్స్‌ను హత్య చేసిన విప్లవకారుడు ఎవరు?**
1) భగత్‌సింగ్
2) చంద్రశేఖర్ ఆజాద్
3) రాజ్‌గురు
4) పైన పేర్కొన్న వారందరూ

**15. బ్రిటిష్ ప్రభుత్వం 1931 మార్చి 31న కింది వారిలో ఎవరికి మరణశిక్ష అమలు చేసింది? (దీనికి గుర్తుగా ‘మార్చి 31’ని దేశభక్తుల దినోత్సవంగా జరుపుకొంటున్నారు)**
1) రాజ్‌గురు 2) సుఖ్‌దేవ్
3) భగత్‌సింగ్ 4) పై వారందరూ

**16. ‘ఇండియన్ రిపబ్లిక్ ఆర్మీ’ సంస్థను స్థాపించింది ఎవరు?**
1) సూర్యసేన్
2) సంతోష్‌సింగ్
3) బ్రహ్మబందోపాధ్యాయ
4) వీరేంద్రనాథ్ ఛటోపాధ్యాయ

**17. స్వరాజ్య పార్టీ అధికార పత్రిక ఏది?**
1) తల్వార్ 2) ఫ్రీ హిందుస్తాన్
3) ఫార్వార్డ్ 4) క్రాంతి

### సమాధానాలు

| | | | | |
|---|---|---|---|---|
| 1) 1 | 2) 2 | 3) 3 | 4) 2 | 5) 2 |
| 6) 1 | 7) 1 | 8) 3 | 9) 1 | 10) 4 |
| 11) 2 | 12) 1 | 13) 4 | 14) 4 | 15) 4 |
| 16) 1 | 17) 3 | | | |

## ఇండియన్ పాలిటీ

**1. జూరిస్ ప్రుడెన్స్ అంటే?**
1) జైళ్ల నిర్వహణ 2) న్యాయ వైద్యశాస్త్రం
3) న్యాయశాస్త్రం 4) గతితార్కికవాదం

**2. అమికస్ క్యూరి అంటే?**
1) సర్వాంతర్యామి
2) న్యాయస్థానాలకు సహాయకారి
3) చట్టానికి అతీతుడు
4) చట్ట వ్యతిరేకి

**3. నిర్దేశిక నియమాలు ఎవరికి సంబోధించినవి?**
1) ప్రభుత్వం 2) ప్రజలు
3) ప్రైవేట్ సంస్థలు 4) 1, 2

**4. ఎమినెంట్ డొమైన్ అంటే?**
1) ఆస్తిని స్వాధీనం చేసుకునే సర్వాధికారం
2) స్వయం ప్రతిపత్తి వ్యవస్థ
3) రహస్య ప్రతినిధి 4) వలస ఏజెంట్

**5. ప్రవేశిక దేన్ని సూచిస్తుంది?**
1) ప్రభుత్వ రకాలు 2) ప్రభుత్వ విధులు
3) ప్రభుత్వ స్వభావం 4) తత్త్వం

**6. పరిమిత అధికారం, చట్టపాలన ఎందులో అంతర్భాగం?**
1) రాజ్యాంగ వాదం 2) ఆదర్శవాదం
3) ఉదారవాదం 4) స్వామ్యవాదం

**7. రెడ్ టేపిజమ్ అంటే?**
1) పరిపాలనలో కాలయాపన
2) పరిపాలనలో అవినీతి
3) పరిపాలనలో పారదర్శకత
4) పరిపాలనలో కష్టాల నివృత్తి

**8. First past the post పద్ధతి దేనికి వర్తిస్తుంది?**
1) ఎన్నికలు 2) పార్లమెంట్ ప్రక్రియ
3) చట్టంముందు అందరూ సమానులే
4) పైవన్నీ

**9. పార్లమెంట్/శాసనసభ స్థానాల్లో ఖాళీ ఏర్పడితే మిగిలిన కాల పరిమితి ఎంతుంటే ఉప ఎన్నికలు అవసరం లేదు?**
1) 6 నెలలు 2) ఏడాది
3) రెండేళ్లు 4) పైవేవీకావు

**10. డాక్ట్రిన్ ఆఫ్ ఇంప్లైడ్ పవర్స్ ఏ దేశ రాజ్యాంగానికి వర్తిస్తుంది?**
1) అమెరికా 2) ఇంగ్లండ్
3) ఆస్ట్రేలియా 4) జర్మనీ

**11. కేంద్ర– రాష్ట్రాల మధ్య ఆర్థిక వనరుల పంపిణీ, పన్నుల విభజనలో సలహా విధులను కలిగి ఉన్న సంస్థ?**
1) ఆర్థిక సంఘం 2) ప్రణాళికా సంఘం
3) జాతీయ అభివృద్ధి మండలి
4) అంతర్ రాష్ట్ర మండలి

**12. డిజిటల్ డివైడ్ అంటే?**
1) సమాజంలో వర్ణభేదాలు
2) ఆర్థిక, సాంకేతిక అంతరాలు
3) మూడో ప్రపంచ సమస్యలు
4) రోడ్డు భద్రతా నియమాలు

**13. అధికార పృథక్కరణ ఏ తరహా ప్రభుత్వంలో ఉంటుంది?**
1) పార్లమెంటరీ 2) అధ్యక్ష
3) సమాఖ్య 4) పైవన్నీ

**14. భారతదేశంలో ఉన్న ఓటింగ్ పద్ధతి?**
1) పరిమిత ఓటు 2) ద్వంద్వ ఓటు
3) సంచిత ఓటు 4) పైవేవీ కాదు

**15. రెట్రిబ్యూషన్ అంటే?**
1) ప్రతిఫలం/దండన 2) తగ్గించడం
3) తిరోగమనం 4) విరమణ

**16. హిందూ వివాహ చట్టం–1955 ఎవరికి వర్తిస్తుంది?**
1) హిందువులకు 2) ముస్లిమేతరులకు
3) భారత పౌరులకు 4) అవివాహితులకు

**17. లోకస్ స్టాండై అంటే?**
1) చర్య జరిగిన చోట శాసనం
2) జోక్యం చేసుకునే హక్కు
3) స్థిర నివాసం ఉన్న ప్రదేశం
4) శాసనం సర్వోన్నతం

**18. ఏ రిట్టును ఉదారంగా జారీ చేస్తారు?**
1) హెబియస్ కార్పస్
2) మాండమస్
3) ప్రొహిబిషన్
4) కొవారెంటో

**19. అట్రిఫోయిస్ కన్విక్ట్ అంటే?**
1) పూర్వ నిర్దోషి 2) పూర్వ దోషి
3) బాల నేరస్తుడు 4) పూర్వ సాక్షి

**20. వీటిలో న్యాయ సమీక్షకు అతీతమైంది?**
1) రాష్ట్రపతి, గవర్నర్‌కు మంత్రిమండలి ఇచ్చే సలహా
2) సభా కార్యకలాపాలు
3) సభాధ్యక్షుల రూలింగ్‌లు 4) పైవన్నీ

**21. కేంద్ర, రాష్ట్రాలకు ఉమ్మడిగా ఉన్న రాజ్యాంగ పదవులు?**
1) ఆర్థిక సంఘం
2) కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్
3) కేంద్ర ఎన్నికల సంఘం
4) పైవన్నీ

**22. లోక్‌సభ స్పీకర్ ఇంతవరకు ఎన్ని పర్యాయాలు నిర్ణయాత్మక ఓటు (కాస్టింగ్ ఓటు) వినియోగించారు?**
1) 2 2) 3 3) 4 4) పైవేవీ కావు

**23. వేడియమ్ వివమ్ అంటే?**
1) పంటతో తాకట్టు
2) శాశ్వత తాకట్టు
3) చెల్లదగిన ఒప్పందం
4) మౌఖిక ప్రమాణం

**24. రాజ్యాంగ బద్ధత ఉన్న జాతీయ కమిషన్?**
1) మానవహక్కుల 2) బాలల హక్కుల
3) అల్పసంఖ్యాక వర్గాల 4) పైవన్నీ

**25. ఇంట్రావైర్స్ అంటే?**
1) న్యాయ పరిమితిలోనిది
2) న్యాయ వ్యతిరేకమైంది
3) రాజ్యపరిమితిలోనిది
4) చట్టాలకు అతీతమైంది

**26. రాజ్యసభ, విధాన పరిషత్ మధ్య పోలికలు?**
1) నిర్మాణం 2) పదవీకాలం
3) ఎన్నిక పద్ధతి 4) పైవన్నీ

### సమాధానాలు

| | | | | |
|---|---|---|---|---|
| 1) 3 | 2) 2 | 3) 1 | 4) 1 | 5) 4 |
| 6) 1 | 7) 1 | 8) 1 | 9) 1 | 10) 1 |
| 11) 1 | 12) 2 | 13) 2 | 14) 4 | 15) 1 |
| 16) 1 | 17) 2 | 18) 1 | 19) 2 | 20) 4 |
| 21) 4 | 22) 4 | 23) 1 | 24) 3 | 25) 1 |
| 26) 3 | | | | |

AP & TS EAMCET 2019
College Predictor
(Engineering, Pharmacy and Pharma D)




NEET cutoff ranks and marks
www.sakshieducation.com